నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 314 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 1 శనివారం,ఫిబ్రవరి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం పునర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



మెదక్ బ్యూరో /నగర నిజం: మనోహరాబాద్: మండల పరిధిలోని దండుపల్లి గ్రామంలో శ్రీ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయం శిథిలా వ్యవస్థకు చేరుకోవడంతో గ్రామానికి చెందిన భానూరి లలిత స్వామి గౌడ్, మాజీ ఉపసర్పంచ్ భానూరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం పునర్ ప్రతిష్ట కార్యక్రమం ప్రధాన పూజారి రాము శర్మ పంతులు ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా రెండు రోజులు అమ్మవారి ఆలయం పునర్నిర్మాణం, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తాజా మాజీ ఉపసర్పంచ్ మహేందర్ గౌడ్ మీడియాతో తో తెలిపారు. ఈ కార్యక్రమంలో బి వెంకటేష్ గౌడ్, ఆర్ లచ్చ గౌడ్, బి మహేష్ గౌడ్, అజయ్ , బి వెంకటేష్ గౌడ్, అనిల్ యాదవ్, పవన్ గౌడ్, కర్ణకర్ దుర్గం రాజు, తదితరులు పాల్గొన్నారు

## జవహర్ నగర్ మున్సిపల్

### కమిషనర్ ఎన్. వసంత కు మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం



నగర నిజం న్యూస్ జనవరి 31 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ ఎన్. వసంత. జవహర్ నగర్ మునిసిపల్ కమీషనర్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన లి మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ మాజీ. డిప్యూటీ మేయర్ శ్రీనివాస్. మాజీ. కార్పొరేటర్లు గొడుగు వేణు, కుతాడి సాయి, రాజ్ కుమార్ ,సతీష్ గౌడ్, మనోధర్ రెడ్డి, వెంకటేష్ గౌడ్ , చింత శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి బాధ్యత

- టు వీలర్ నడిపే వాహనదారులు తప్పక హెల్మెట్ ధరించాలి
- విద్యార్థులకు చిన్నప్పటి నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగించాలి
- జాతీయ రోడ్డు మాసోత్సవాలలో భాగంగా బైక్ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ
- రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హెల్మెట్ పై అవగాహన బైక్ ర్యాలీలో పాల్గొన్న స్పీకర్
- వేగం కన్నా ప్రాణం మిన్న
- శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్





వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగర నిజం :రోడ్డు భద్రతా నియమాలు పాటించి, రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం వికారాబాద్ పట్టణంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ఉపయోగంపై అవగాహన, బైక్ ర్యాలీ స్పీకర్ పాల్గొన్నారు.

- **ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సమావేశంలో సభాపతి మాట్లాడుతూ**

మంచి రోడ్డు సౌకర్యం ఉన్న ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతయాన్నారు. రోడ్లు అభివృద్ధికి ప్రతీకలని, ప్రపంచంలో అమెరికా తరువాత అత్యధికంగా రోడ్ల వ్యవస్థ ఉన్నది భారతదేశంలోనే అన్నారు. మారిన ఆధునిక కాలంలో ప్రజల కొనుగోలు శక్తి పెరగడంతో ఇప్పుడు ప్రతి ఇంట్లో బైక్ , కారులు ఉండడం సహజమని ఆయన అన్నారు. ప్రభుత్వాలు కూడా రోడ్లను బాగా విస్తరిస్తున్నాయని, సింగిల్ రోడ్డు డబుల్ రోడ్డుగా, డబుల్ ను ఫోర్ లైన్ గా, ఎక్స్ ప్రెస్ రోడ్లుగా విస్తరణ చేస్తున్నప్పటికీ రోడ్డు ప్రమాధాలు జరుగుతున్నాయని దీనికి కారణం వాహనం నడిపే వారి నిర్లక్ష్యంమే ఆయన తెలిపారు. వేగంగా నడపడం ముఖ్యం కాదని అప్రమత్తంగా, నిబంధనలు పాటిస్తూ నడపక పోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన అన్నారు. రోడ్లు ఎంత పెద్దగా ఉన్నా డ్రైవింగ్ లో క్రమశిక్షణ లేకపోతే యాక్సిడెంట్ లు, ట్రాఫిక్ జాం లు సంభవిస్తాయని అన్నారు.డ్రంక్ అండ్ డ్రైవ్ ఎల్లప్పుడూ ప్రమాదమే, వాహనం నడిపే వారితో పాటుగా రోడ్డు మీద వెళ్ళే ఇతరులకు కూడా ప్రమాదాలు జరగుతాయని, గత కొన్ని సంవత్సరాలుగా సెల్ ఫోన్ డ్రైవింగ్ తో యాక్సిడెంట్ లు బాగా జరుగుతున్నాయని ముఖ్యంగా యువకులు ఫోన్ మాట్లాడుతూ, వాట్సప్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్లు లు చూస్తూ ఏకాగ్రత లేక యాక్సిడెంట్ లకు గురవుతున్నారని అన్నారు. యాక్సిడెంట్ అంటే అది ఒక వ్యక్తికి సంబందించినది కాదు అది ఆ కుటుంబంపై ప్రభావం చూపుతుంది, పూడ్చలేని బాధ, కష్టం అని స్పీకర్ పేర్కొన్నారు.యూరప్, అమెరికా వంటి దేశాలలో ప్రమాధాలు తక్కువగా జరుగుతాయి, కారణం అక్కడ డ్రైవింగ్ చేసేవారు నిబందనలను ఖచ్చితంగా పాటిస్తారని , మన దేశంలో కూడా రోడ్డు నియమాలు, ట్రాఫిక్ రూల్స్ ఉన్నాయి. అయితే మనవాళ్ళు సరిగ్గా పాటించడం లేదని ,టూ వీలర్ నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్ దరించాలని స్పీకర్ సూచించారు. సర్వే ప్రకారం బైక్ ప్రమాదాల మరణాలలో 70 శాతం తలకు దెబ్బ తగలడంతోనే మరణిస్తున్నారని, హెల్మెట్ వాడితే ఈ మరణాలను తగ్గించవచ్చని అదేవిదంగా కారు నడిపే వ్యక్తే కాదు కారులో ప్రయాణిస్తున్న అందరు సీట్ బెల్ట్ లు దరించాలన్నారు. సీట్ బెల్ట్ దరిస్తే కారు యాక్సిడెంట్ కు గురైనా, బోల్తా పడినా వెంటనే ఎయిర్ బెలూన్ లు తెరుచుకుని అందులోని వారిని రక్షిస్తాయన్నారు.విద్యార్థులకు చిన్నప్పటి నుండే రోడ్డు భద్రతపై అవగాహన కల్గించాలని , ట్రాఫిక్ నిబంధనలు పాటించడం మనందరి భాద్యత అని అప్పుడే ప్రమాధాలు జరగకుండా నివారించవచ్చని ఆయన తెలిపారు. సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ నారాయణరెడ్డి లు అవగాహన సమావేశ అనంతరం స్వయంగా బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు రవాణా అధికారి వెంకట్ రెడ్డి, ఆర్టిఏ మెంబర్ జాఫర్, ఆర్డీవో వాసు చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ పొందిన ఇద్దరు ఎస్ఐలు

- సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం
- పదవి విరమణ పొందిన ఎస్సైలను ఘనంగా సన్మానించిన ఎస్పీ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగరనిజం : పదవి విరమణ పొందిన ఇద్దరు ఎస్సైలను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ కే నారాయణ రెడ్డి. సుధీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ కు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న సబ్ ఇన్స్పెక్టర్లు మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నంల పదవి విరమణ కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె . నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి భాజా భజయింత్రులతో ఘనంగా ఏర్పాటు చేయడం జరిగింది. పదవి విరమణ పొందుతున్న మీర్ ఫయాజ్ అలీ, జీవరత్నం లు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో పోలీస్ డిపార్ట్మెంట్ నందు పోలీస్ కానిస్టేబుల్ గా భర్తీ అయి హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ ఎస్ఐలుగా పదోన్నతి పొంది పోలీస్ డిపార్ట్మెంట్ నందు పలు పోలీస్ స్టేషన్స్‌లలో పలు రకాలుగా విధులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమములో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ ఉధ్యోగులకు పదవీ విరమణ అనేది తప్పక ఉంటుంది, ఇద్దరు అధికారులు విధుల పట్ల అంకిత భావముతో ఉండి వారి యొక్క పూర్తి సర్వీస్ కాలములో ఎటువంటి రిమార్క్స్ లేకుండా, సంపూర్ణ ఆరోగ్యముతో పదవీ విరమణ పొందడము అనేది గొప్ప విషయం,పోలీస్ డిపార్ట్మెంట్ నందు పని చేస్తూ రిటైర్మెంట్ అయిన అధికారులు కూడా పోలీస్ కుటుంబం లో భాగమే, పదవి విరమణ పొందిన అధికారులకు ఏదైనా అవసరం ఉన్న నేరుగా సంప్రదించి మాట్లాడాలని, సుధీర్ఘ కాలంగా పోలీస్ డిపార్ట్మెంట్ నందు విధులు నిర్వహించి ప్రజలకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన వరం అని, ఇకముందు అధికారులు తదుపరి జీవితమును కూడా తమ కుటుంబ సభ్యులతో సుఖ సంతోషలతో గడపలని, పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ లను అందించడం జరుగుతుంది అని, పదవి విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులకు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపినారు.ఇట్టి కార్యక్రమం లో ఏఓ జ్యోతిర్మని ,ఏఆర్ డిఎస్పి వీరేష్,డిఎస్బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు,పిసిఆర్ ఇన్స్పెక్టర్ , ఆర్ఐ లు,ఎస్ఐ లు, జిల్లా పోలీస్ ప్రసిడెంట్ అశోక్ , డిపిఓ సిబ్బంది మరియు పదవి విరమణ పొందుతున్న అధికారుల కుటుంబ సభ్యులు,బందుమిత్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బడుగు బలహీన వర్గాల న్యాయం కోసం పోరాడిన ఆదర్శప్రాయుడు గద్దర్

- గద్దర్ అనేది పేరు కాదు అది ఒక కెరటం
- శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగర నిజం :గద్దర్ అనేది ఒక పేరు కాదు అది ఒక కెరటం, సమాజంలో జరుగుతున్న అన్యాయంపై పాట రూపంలో తిరగబడిన బల్లెం అని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ కొనియాడారు. వికారాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారధి, భాషా సాంస్కృతిక శాఖ సారథ్యంలో నిర్వహించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్ 77 వ జయంతి కార్యక్రమంలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్, జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి లు గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా సభాపతి మాట్లాడుతూగద్దర్ తో రాజకీయ నాయకులకు సిద్దాంతాల మీద విభేదాలు ఉండవచ్చు, కానీ బడుగు, బలహీన వర్గాలకు న్యాయం కోసం గద్దర్ పోరాడిన బాట మాత్రం అందరికి ఆదర్శం అన్నారు.దొరతనాన్ని ఎదిరించి గజ్జె కట్టి పాట పాడినా, తెలంగాణ ఉద్యమానికి మద్దతుగా ఊరూరా తిరుగుతూ ప్రజలను చైతన్యవంతం చేసినా అది సమాజాన్ని మేల్కొలిపే ఉద్యమమే అన్నారు.ఈ తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు గద్దర్ ను స్మరిస్తూ పాడిన పాటలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రజా ప్రభుత్వం వచ్చాక గద్దర్ ను కళాకారుడిగా, తెలంగాణ ఆస్తిగా గుర్తించిందని తెలిపారు. సినిమా కళాకారులకు గద్దర్ అవార్డులను ప్రధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. గద్దర్ కుమార్తెను వెన్నెలను తెలంగాణ సాంస్కృతిక సారథిగా నియమించడం జరిగిందని తెలిపారు. పాట ఉన్నంత వరకు గద్దర్ మనందరి మనసులలో ఉంటారని సభాపతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో వాసు చంద్ర, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, డిపిఆర్ఓ చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమ కెరటం,ప్రజా యుద్ధనౌక గద్ధర్ (గుమ్మడి విఠల్ రావు). జయంతి సందర్భంగా ఆ మహానీయునికి ఇవే మా ఘన నివాళులు.

## మోనేర్ దుర్గ ప్రసాద్

### ఆధ్వర్యంలో జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ కి ఘన సన్మానం



నగర నిజం న్యూస్ జనవరి 31 జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ పదవి విరమణ చేసిన సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ ని శుక్రవారం ఆయన నివాసంలో బుడిగ సవిత గౌడ్. తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి ప్రధాన కార్యదర్శి మొనార్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మాట్లాడుతూ పదవి ఉన్నా లేకున్నా దివ్యాంగులకు తన వంతు సహాయం చేస్తానని వారు హామీ ఇచ్చారు. పదవి ముఖ్యం కాదు ప్రజల మనసులో ఉండాలని వారన్నారు. నేను ఏ స్థాయిలో ఉన్న దివ్యాంగులకు ఏ కష్టం వచ్చినా తాను ముందు ఉంటానని వారు అన్నారు.అనంతరం సవితా గౌడ్. మొనార్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ మహమ్మారి కరోనా టైంలో డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ చేసిన చేసిన సేవ ప్రతి దివ్యాంగుని మదిలో మెదుగుతూనే ఉంటుంది అవి కాకుండా దివ్యాంగుల ఆడపడుచుల పెళ్లిలకు పుస్తెమెట్టలు.వారి పెళ్లికి సహాయం సహకారాలు అందిస్తూ ఎప్పుడు వారి బాగోవులు పట్టించుకునే మొదటి వ్యక్తి శ్రీనివాస్ గుప్తా అని వారు గుర్తు చేసుకున్నారు. రాబోవు రోజుల్లో ఇంకా పెద్ద పెద్ద పదవులు అనుభవించాలని దివ్యాంగులు మనస్ఫూర్తిగా దీవించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకురాలు రమ, మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద మేతరి, లక్ష్మణ్ ,రమేష్, సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నిక





కుత్బుల్లాపూర్, జనవరి 31,( నగరనిజం): జగద్గిరిగుట్ట డివిజన్ మగ్గం నగర్ శ్రీనివాస్ నగర్ ఎన్టీఆర్ నగర్ కల్లుగీత సహకార సంఘం ఎన్నికలు శుక్రవారం కో-ఆపరేటివ్ ఇన్స్పెక్టర్ ఎన్నికల నిర్వహణ అధికారి శ్రీకాంత్. హరి. పర్యవేక్షణలో ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో కల్లుగీత సహకార సంఘం అధ్యక్షులుగా గూడ ఐలయ్య గౌడ్. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులుగా కె విటల్ గౌడ్.కార్యదర్శిగా డి సాయిల్ గౌడ్. డైరెక్టర్స్ గా పెద్ద బాల్ అంజన్ గౌడ్. పరకాల సత్యలక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్షులు గూడఐలయ్య గౌడ్ మాట్లాడుతూ గత 27 సంవత్సరాల నుండి నాకు బాధ్యత కల్పిస్తూ నా మీద నమ్మకంతో తిరిగి ఏకగ్రీవంగా ఎన్నుకున్న మగ్గం నగర్ శ్రీనివాస్ నగర్ ఎన్టీఆర్ నగర్ కల్లుగీత సహకార సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

# మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ



నగరనిజం న్యూస్ జనవరి 31.. మేడ్చల్ మున్సిపాలిటీ తెలంగాణ ఉద్యమ కెరటం ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు).జయంతి సందర్భంగా మేడ్చల్ జిల్లా కేంద్రంలోని లిమేడ్చల్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గద్దర్. జయంతి వేడుకల్లో ఆ మహనీయుని చిత్ర పటానికి పలువురు నాయకులతో కలిసి కౌడే మహేష్ కురుమ పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగినది ఈ సందర్భంగా. మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ విప్లవ గీత రచయిత,తెలంగాణ ఉద్యమ కెరటం,ప్రజా యుద్ధనౌక గద్దర్ (గుమ్మడి విఠల్ రావు). జయంతి సందర్భంగా గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి. ప్రజా ప్రభుత్వం ఆ మహనీయుడి జయంతి వేడుకలను రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర భాషా,సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలియజేస్తూ. మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ తన కలం,గళంతో గద్దర్. తెలంగాణ ఉద్యమానికి ఊపిరులూదారని,సమాజంలో అసమానతలు,వివక్షలకు వ్యతిరేకంగా ఎలుగెత్తిన గొంతుక అని స్మరించుకున్నారు.గద్దర్ జయంతిని ప్రజా ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడంతో పాటు,వారి పేరుతో అవార్డు నెలకొల్పి ప్రతి ఏటా కవులు,కళాకారులు,సినీ ప్రముఖులకు ప్రదానం చేయాలని నిర్ణయించిన విషయాన్ని ముఖ్యమంత్రి వర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి. ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన కౌడే మహేష్ కురుమ ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,మేడ్చల్ మున్సిపాలిటీ ఎస్ సి సెల్ అధ్యక్షులు దండు శ్రీకాంత్ (చింటు),మేడ్చల్ పట్టణ మాజీ ఉప సర్పంచ్ మర్రి నర్సింహ్మా రెడ్డి,మేడ్చల్ మున్సిపల్. మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,పెంజర్ల స్వామి యాదవ్,సముద్రం సాయి కుమార్,మర్రి శ్రీనివాస్ రెడ్డి,అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ,మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లద్దిపీర్ల మురళీ గౌడ్,పత్తి శంకర్,రామన్న. సంతోష్ గౌడ్,సల్ల వెంకటేష్ యాదవ్,పెగుడ శ్యామ్ రావు,రాజబొల్లారం పాషా,నాగేష్,పుట్ట లక్ష్మీ నర్సింహ్మా ముదిరాజ్,నాగేష్ గౌడ్,సుదర్శన్,రాజు మేడ్చల్ మున్సిపాలిటీ,మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక



ఇబ్రహీంపట్నం, జనవరి 31 ( నగరనిజం ) : ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక తెలిపారు. శుక్రవారం ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి గాను అడ్మిషన్లకు సంబంధించిన బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక మాట్లాడుతూ...భోధన అనుభవం గల అధ్యాపకులచే నాణ్యమైన విద్య విద్యార్థులకు అందజేయబడుతుందని తెలిపారు. అందుకు విద్యార్థులంతా ప్రభుత్వ కళాశాలల్లోనే చేరాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో ఎంతో అనుభవం గల అధ్యాపకులు ఉంటారని పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఎన్ ఎస్ ఎస్, కెరీర్ గైడెన్స్ సెల్, టీ ఎస్కేసీ, జిజ్ఞాస, క్రీడల, మహిళా సాధికారత, రెడ్ రిబ్బన్, ఏకో, సాహిత్య సాంస్కృతిక విభాగాల ద్వారా విద్యార్థి సర్వతోముఖభివృద్ధికి అవసరమైన అన్ని ఏర్పాట్లను కళాశాల అందిస్తుందన్నారు. కావున విద్యార్థులు ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పొందాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# అనుమతి లేని శ్రీచైతన్య కళాశాలను సీజ్ చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్



ఇబ్రహీంపట్నం, జనవరి 31 (నగరనిజం) : అనుమతి లేని శ్రీ చైతన్య కళాశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండె శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని కొహెడ గ్రామంలో శ్రీ చైతన్య కళాశాలకు ఎలాంటి అనుమతులు లేకుండా నడుస్తున్నాయని శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...శ్రీ చైతన్య కళాశాలకు ఎలాంటి అనుమతులు లేవని అన్నారు. అనుమతి లేకుండా నడుస్తున్న కళాశాలను అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. నియమ,నిబంధనలు పాటించని కళాశాలపై అధికారులు ఎందుకు స్పందించడం లేదన్నారు. విద్యార్థుల వద్ద లక్షల రూపాయలు వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఎందుకు మౌనం పాటిస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. జిల్లాలో అనుమతి లేని కళాశాలలను గుర్తించి వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు వేణు, సాయి, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉజ్వల భవిష్యత్తు

- నారాయణపేట జిల్లా వెల్ఫేర్ అధికారి మహమ్మద్ రషీద్




నారాయణపేట,జనవరి 31, ( నగర నిజం ):ప్రభుత్వం అందించే సహాయంతో కష్టపడి ఉన్నత చదువులు చదవాలని జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి ఎంఏ రషీద్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు షూస్ కాస్మెటిక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జగదీష్,అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపేట జిల్లాలోని ప్రతి గ్రామంలో సిపిఐ జండాలను ఎగరవేస్తాము

- నారాయణపేట జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు పి. వెంకటేష్




నారాయణపేట,జనవరి 31, ( నగర నిజం ):నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి వెంకటేష్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కర్షకులు ముఖ్యంగా ఈ దేశంలో రాష్ట్రంలో ఎంతోమంది శ్రమజీవులు పనిచేసే జీవనం కొనసాగిస్తున్నారు. ధన్వాడలో ఏర్పాటుచేసిన సభ్యత కార్యక్రమానికి పాల్గొని వెంకటేష్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా అన్ని మండల కేంద్రాల్లో అన్ని గ్రామాల్లో పార్టీ జెండా కార్మికుల జెండాను ప్రతి గ్రామంలో చేపట్టబోతామని ఆయన అన్నారు కార్మికులు సమకతగా ఫలితం లేక ఎంతో మంది రెక్కాడితే గాని డొక్కాడని స్థితిలో ఉన్నారని ఆయన అన్నారు కాబట్టి నారాయణపేట జిల్లా అన్ని మండల కేంద్రాల్లో సిపిఐ జెండా ఆవిష్కరణలు చేపట్టబోతామని ఆయన అన్నారు. కార్మికులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న జీవోలను అమలుపరిచేందుకు ప్రతి గ్రామంలో జెండాలను ఎగిరేసుకుంటామని కార్మికులు అంటున్నారు కావున కార్మికులు కేంద్ర ప్రభుత్వం ఎన్నో ఏళ్ల కెళ్ళి కొన్ని సంవత్సరాల నుండి ఫలితంగా సాధించుకున్న జీవోలను అమలుపరచకుండా కార్మికులను తుంగలో తొక్కేందుకు ప్రయత్నిస్తున్నారు కావున కార్మికులు రాబోయే రోజుల్లో ప్రతి పల్లెలో ప్రతి గ్రామంలో కార్మికుల జెండాను ఎగిరి వేసుకుంటామని కార్మికుల హక్కులను సాధించుకుంటామని కార్మికుల ఆవేదన వ్యక్తం చేశారు కేంద్ర ప్రభుత్వంలో ఉన్నట్టు జీవోలను వెంటనే అమలుపరచకుంటే కార్మికులు ఏకతాటిగా పోరాటాలు చేపట్టబోతామని ఆయన అన్నారు ఇటి కార్యక్రమంలో భాను సూరి కథలపా మల్లేషు బాల నరసింహులు బాలస్వామి నరసింహులు కే అంజి బి రాములు వలిగ కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతుల చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు




నారాయణపేట,జనవరి 31, (నగర నిజం):నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ సంస్థ సెక్రటరీ శ్రీమతి. వింధ్య నాయక్ సీనియర్ సివిల్ జుడ్జే గారు ఆదేశాలమేరకూ తేదీ.31.01.2025 శుక్రవారం పులిమామిడి గ్రామంలో %ంఖ% కమ్యూనిటీ హాల్ లో రైతుల చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ విజ్ఞాన సదస్సును పారాలీగల్ వాలంటీర్ హాజమ్మ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పారాలీగల్ వాలంటీర్స్ మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించిందన్ని అన్నారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందుతారని తెలిపారు. ప్రజలందరు సమానమే ఉన్నవాళ్లు, పేదవాళ్ళు అని తేడా లేదు, పేదరిక నిర్మూలనా, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా మరియు ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్యమవుతయా. రైతులు వాటిని ఉపయోగించుకోవాలని, వివిధ ప్రభుత్వ పథకాల గురించి తెలిపారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు వారి సమాచారాన్ని రహస్యంగా పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. వ్యవసాయ అధికారికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆ తర్వాత రైతు వినియోగదారుల ఫోరంను ఆశ్రయించి నష్టపరిహారం పొందవచ్చని తెలిపారు. అలాగే ఎవరైనా నకిలీ విత్తనాలను స్థానిక ఎరువులను అమ్ముతున్నట్లయితే రైతులు వారి సమాచారాన్ని రహస్యంగా పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. న్యాయ సహాయం పొందాలనుకునే రైతులు 15100 అనే టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. న్యాయ సహాయం పొందాలనుకునే రైతులు టోల్ ఫ్రీ నెంబర్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వరకట్న వేదింపులు, సఖి సెంటర్, వోల్డేగే హెూమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన మరియు న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయ సేవా సంస్థ చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పార లీగల్ వాలంటీర్స్ మరియు గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

# కౌకుంట్లలో ఎంపీడీఓ కార్యాలయం ప్రారంభం

- పార్టీలకతీతంగా అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందజేస్తాం
- త్వరలో కౌకుంట్లలో పోలీస్ స్టేషన్,6పడకల ఆసుపత్రి,పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



జనవరి 31 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవోగా శివప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కౌకుంట మండలంలో ఇదివరకు తాహసిల్దార్ కార్యాలయం ఏర్పడి ప్రజలకు రెవిన్యూ సేవలందిస్తుందని,ప్రస్తుతం ఎంపీడీవో కార్యాలయం ప్రారంభంతో ప్రజలకు మరిన్ని సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు.మండల ప్రజలకు మరింత మేలు జరుగుతుందని చెప్పారు.అధికారులు అందుబాటులో ఉండటం వల్ల పనులు సమస్యలు త్వరగా పరిష్కారం అవుతాయి అన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ రాజ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభ్యున్నతి కోసం పాటుపడుతుందని ఇచ్చిన హామీల్లో భాగంగా జనవరి 26 గణతంత్ర దినోత్సవం నుంచి రైతుల ఖాతాల్లో రైతు భరోసా,ఇందిరా ఆత్మీయ భరోసా పథకానికి, సంబంధించిన డబ్బులను జమ చేస్తున్నామని పేర్కొన్నారు.రేవంత్ సర్కార్ ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ అయినట్లు మెసేజ్ వస్తుండడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ అన్నారు. మండలంలోని ప్రజలందరికీ రైతు భరోసాత్వరలో అందరికీ అందుతాయన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పదేళ్లు రాష్ట్రాన్ని పాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుల కుప్పగా మార్చిందని,బిఆర్ఎస్ ప్రభుత్వం అప్పుకు సంబంధించిన నెలల వడ్డీ చెల్లిస్తూనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరో పక్క రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.కౌకుంట్ల మండలంలో మినీ ప్రైమరీ హెల్త్ సెంటర్,ఆరు పడకల ఆసుపత్రి,పోలీస్ స్టేషన్, పత్తి కొనుగోలు కేంద్రంలను,అతి త్వరలోనే ఏర్పాటు చేస్తామని దేవరకద్ర ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి పాటుపడుతూ ఉందని ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమేనని దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ,కౌకుంట్ల మండల అధ్యక్షులు యం.రాఘవేందర్ రెడ్డి, టిపిసిసి ఆర్గనైజేషన్ సెక్రటరీ అరవింద్ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు, మాజీ సర్పంచ్ స్వప్న, దేవరకద్ర మండల అధ్యక్షులు అంజిల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి, కురుమూర్తి దేవాలయ చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, కమిటీ చైర్మన్ కథలప్ప, అధికారులు దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌకుంట్ల ఎంపీడీవో శివప్రసాద్, తాహసిల్దార్ కృష్ణయ్య, ఏపిఎం రామన్న, యువజన అధ్యక్షులు నరేష్, మాజీ ఉపసర్పంచ్ నీలి నరసింహులు, ఓబిసి ఆంజనేయులు, గ్రామ అధ్యక్షులు ప్రభు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి, మన్యపురెడ్డి,వడ్ల సురేంద్ర చారి,వివిధ గ్రామాల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కౌకుంట్ల ఎంపీడీఓ ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

- శాలువాతో సన్మానించిన బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్



జనవరి 31 (నగరనిజం ప్రతినిధి):మహబూబ్ నగర్ జిల్లా కౌకుంట్ల మండల ఎంపీడీవో ఎఫ్.ఎ. సి.గా బాధ్యతలు చేపట్టిన శివప్రసాద్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ కౌకుంట్ల మండల అధ్యక్షులు కార్యకర్తలు.ఈ సందర్భంగా ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి మండల ప్రజా పరిషత్ అధికారిగా శివ ప్రసాద్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కేబీఆర్ గౌడ్,కురువ రవి,జాంగిర్, మరియుముఖ్య బిఆర్ఎస్ నాయకులు,ఈ కార్యక్రమంలో దేవరకద్ర ఎంపీడీవో శ్రీనివాసరావు, కౌకుంట్ల పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# గ్రామాల్లో నీటి సమస్యపై సమీక్షా నిర్వహించినా మిషన్ భగీరథ డిఈ హారిక



మొయినాబాద్,31(నగర నిజం): సమీపిస్తున్న వేసవిని దృష్టిలో పెట్టుకోని గ్రామాల్లో అధికారులు ఇప్పటి నుంచే నీటి సమస్యలు రాకుండా చిన్న చిన్న వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలని మిషన్ భగీరథ డిఈ హారిక పేర్కొన్నారు. శుక్రవారం మొయినాబాద్ మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులతో నీటి సమస్యపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా హారిక మాట్లాడుతూ గ్రామాల్లో నీటి సరఫరా ఎలాంటి వరిస్థితుల్లో సమస్య రాకూడదని వివరించారు. సమీపిస్తున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకోని బోరు బావుల్లో ఉన్న మోటర్లను సక్రమంగా చూసుకోవాలన్నారు. అదే విధంగా అక్కడకక్కడ ఉన్న చేతి పంపులు చెడిపోతే మరమ్మత్తులు నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు. ఏదిఏమైనా వచ్చే వేసవిలో నీటి సమస్య రాకుండా అధికారులే బాధ్యత అని ఆమె సూచించారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి సంధ్య మాట్లాడుతూ అధికారులు ప్రజలతో కలిసి గ్రామాల్లో ఉన్న సమస్యలను తెలుసుకోని వెంటనే పరిష్కరిస్తే సమస్యలు తలెత్తవని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కిషన్రావు, ఎంపీడీవో సంధ్య, ఎంపీవో వెంకటేశ్వర్రెడ్డి, మిషన్ భగీరథ ఏఈ ఇమ్రాన్, మిషన్ భగీరథ గిడ్ ఏఈ ప్రియదర్శిని, పంచాయతీ కార్యదర్శులు కవిత, శివకుమార్, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# ఎన్కెపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించిన జిల్లా సీనియర్ ఆడిటింగ్ అధికారి ఎంఏ ఫేరోజ్



మొయినాబాద్,31(నగరనిజం): ప్రతి సంవత్సరం గ్రామాల్లో పంచాయతీ అధికారులు నిర్వహించిన గ్రామ అభివృద్ధికి సంబంధించిన నిధులు వాటి బిల్లులను ఆడిటింగ్ చేయడం జరుగుతుందని జిల్లా సీనియర్ ఆడిటింగ్ అధికారి ఎంఏ ఫేరోజ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన బిల్లులు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 సంవత్సరానికి సంబంధించి పంచాయతీ పాలనలో ఖర్చు చేసిన నిధులు, వాటి బిల్లులను ఆడిటింగ్ చేస్తున్నట్లు సూచించారు. ఎలాంటి అవకతవకలు జరిగినా ఉన్నతాధికారుల దృష్టికి తెలియజేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామ పంచాయితీలో అభివృద్ధి పనులకు ఖర్చుచేసిన వాటి బిల్లులు రికార్డులకు సరిపోను ఉన్నప్పుడే వాటిని పరిశీలించి నమోదు చేస్తున్నట్లు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్రెడ్డి, కారోబార్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా శరత్‌చంద్ర



మొయినాబాద్, 26 (నగర నిజం): మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల నూతనంగా ఏర్పాటైన మొయినాబాద్.అజీజ్ నగర్ . ఎంకేపల్లి. హిమయత్ నగర్ . చిల్కూర్ . పెద్దమంగళారం. ముర్తుజ్ సురంగల్. ఎనిమిది గ్రామపంచాయతీలతో కూడిన మున్సిపల్ కమిషనర్ గా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర ఇన్చార్జిగా సోమవారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. గ్రామాల్లోనూ పర్యటిస్తున్నారు.

# బిసి వసతి గృహాలకు వస్తువుల సరఫరాకు ఆహ్వానం అదనపు కలెక్టర్ పి.అమరేందర్



నాగర్ కర్నూల్ జిల్లా జనవరి 31 (నగరనిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం ) :కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు (28) బి.సి ప్రీమెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు అవసరమైన 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ప్రభుత్వము నుండి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్ కోరనైనదని నగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు క్రింద రూ.20,000/-ల జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి నాగర్ కర్నూల్ lవారి పేరు మీద డి.డి. రూపములో చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృది అదికారి కార్యాలయము నాగర్ కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పొందవచ్చునన్నారు.పూర్తి చేసిన టెండర్ ఫారమును చివరి తేది. 07న సాయంత్రం 4.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృధి అధికారి, కార్యాలయము, నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సిల్డ్ బాక్స్ లో వేయగలరు. అట్టి టిండర్ ను అదనపు కలెక్టర్, (రెవెన్యూ) / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ గారి కార్యాలయము యందు తేది. ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవని అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

# ఎల్లంపేట గ్రామంలోని స్నేహ చారిటబుల్ ట్రస్ట్‌ని సందర్శించిన:ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య

- **స్నేహ చారిటబుల్ ట్రస్ట్ వాళ్ళు అనాధ పిల్లలకు చేస్తున్న సేవ చాలా అమోఘమైనది**
- **స్నేహ చారిటబుల్ ట్రస్ట్ లో బహుళ వైకల్యంతో బాధపడుతున్నటువంటి పిల్లలు త్వరగా కోలుకోవాలని తను కోరారు**








మేడ్చల్ జనవరి 31 (నగరం నిజం) మేడ్చల్ మండల పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో ఉన్న స్నేహ చారిటబుల్ ట్రస్ట్ ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సందర్శించారు ఈ కార్యక్రమంలో తను మాట్లాడుతూ స్నేహ చారిటబుల్ ట్రస్ట్ వాళ్ళు అనాధ పిల్లలకు చేస్తున్న సేవ చాలా అమోఘమైందని అన్నారు ఈ ట్రస్ట్ లో ప్రస్తుతం 38 మంది పిల్లలు ఉన్నట్లు ఈ పిల్లల ఆలనా పాలన చూసుకోవడానికి ఆశ్రమం నిర్వాహకులు వారిని సొంత తల్లిదండ్రుల చూసుకుంటూ చాలా చక్కగా వాళ్లకు సేవలందించడం అభినందనీయమని పేర్కొన్నారు ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్యతో పాటు, డైరెక్టర్లు.కొంకటి లక్ష్మీనారాయణ, జిల్లా శంకర్, రాంబాబు నాయక్, ఉన్నారు అటు విధంగానే ఈ కార్యక్రమంలో భాగంగా ట్రస్ట్ డైరెక్టర్. సిజ్ జోసఫ్ మాట్లాడుతూ ప్రస్తుతం తమ ట్రస్టులో సేవలు పొందుతున్నటువంటి విద్యార్థులు మొత్తం 38 మంది ఉన్నట్లుగా వీరికి సేవలు అందించడానికి దాతలు ముందుకు రావాలని,దాతలతో పాటుగా రాష్ట్ర దేశ ప్రభుత్వాల నుంచి సహాయం అందించాలని. వీరికి వైద్యల నిమిత్తం ఒక నెలకు ఖర్చులు 4.లక్షల రూపాయల వరకు అవుతుందని ప్రతినెల దాతల ద్వారా ఇంత డబ్బుని సమకూర్చడం ఇబ్బందికరంగా మారిందని.ఇ విషయంలో రాష్ట్ర దేశ ప్రభుత్వాలు జోక్యం చేసుకొని స్నేహ చారిటబుల్ ట్రస్ట్ ని ఆదుకోవాలని ఎవరైనా నేరుగా ఆశ్రమాన్ని ని సంప్రదించాలనుకుంటే. డైరెక్టర్ సిజ్ జోసఫ్. ఫోన్ నెంబర్ 8281377064, ఆశ్రమం సెంటర్ నెంబర్. 6305496523 నెంబర్స్ ద్వారా సంప్రదించాలని కోరారు, ఈ కార్యక్రమంలో కీసర డివిజన్ ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మేడ్చల్ మండల ఎమ్మార్వో శైలజ, డిప్యూటీ తాసిల్దార్ సునీల్, మేడ్చల్ సిఐ సత్యనారాయణ,తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రిని కలిసిన పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి, కుంభం శివకుమార్‌రెడ్డిలు ముఖ్యమంత్రికి వినతి



నారాయణపేట, జనవరి 31(నగరనిజం హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని తన నివాసంలో కలిసిన నారాయణపేట ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి గారు, మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి గారు. నియోజకవర్గంలోని సమస్యల గురించి ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం లో భాగంగా కొన్ని మార్పులు చేర్పులు చేయడం వలన నారాయణపేట రైతులకు అదనంగా వేల ఎకరాలకు సాగు నీరు అందుతుంది అని కోరగా ముఖ్యమంత్రి గారు సానుకూలంగా స్పందించారు. అలాగే నియోజకవర్గంలోని ధన్వాడ కోయిలకొండ మండలంలోని డిగ్రీ కళాశాలలకు నూతన భవనాలు, ధన్వాడ కి డబుల్ లేన్ రోడ్డు మొదలగు వాటి గురించి చర్చించడం జరిగింది. అదేవిధంగా నియోజకవర్గంలో 3 కొత్త మండలాలు, నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు గురించి చర్చించారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నారాయణపేట నియోజకవర్గానికి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి సహకరిస్తానని హామీ ఇచ్చారు.

# భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



చౌటుప్పల్ జనవరి 31 (నగర నిజం) : చౌటుప్పల్ మండల మున్సిపల్ భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. నూతనంగా ఎన్నిక అయిన భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కైరం కొండ అశోక్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన లను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు.కార్యకర్తలు ఉద్దేశించి రేపు జరగబోయే టీచర్ ఎమ్మెల్సీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్నటువంటి ఆరు గ్యారంటీలు అమలు కానీ విషయాలను కార్యకర్తలకు తెలియజేస్తూ ప్రతి ఒక్క కార్యకర్త గ్రామపంచాయతీలో మున్సిపల్ లో పోటీ చేసే విధంగా ఉండాలని ఎప్పుడు ఎలక్షన్స్ వచ్చిన ప్రతి కార్యకర్త ముందుండి అభ్యర్థులను గెలిపించుకోవాలని భారతీయ జనతా పార్టీ జెండా ఎగరేసే విధంగా ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో దూడల భిక్షం గౌడ్, రమణ గోని శంకర్, పోలోజు శ్రీధర్ బాబు,చినుకని మల్లేశం, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, పాలకుర్ల జంగయ్య గౌడ్, ఉదుగు యాదయ్య గౌడ్, కాయితి రమేష్ గౌడ్, శగా చంద్రశేఖర్ రెడ్డి, వనం ధనుంజయ,తడక సురేఖ, గోష్క నీరజ, ఉబ్బు బుచ్చయ్య, అమృత, దశరథ, కుర్రోడు రవీందర్, మునుగాల రాజశేఖర్ రెడ్డి, దిండు భాస్కర్, పబ్బు వంశీ, అల్మాస్ పేట గౌతమ్, రాపోలు సోమశేఖర్, అంజయ్య, పి శ్రీనివాసరెడ్డి, సృజన్ కుమార్, వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కవిత కేరళ లిక్కర్ మాఫియా స్కాం బయటపడుతుందనే ఉద్దేశంతో...

- **తెలంగాణలో “డైవర్ట్ పాలిటిక్స్” తెరలేపిన కెసిఆర్**
- **నారాయణపేట జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్**



నారాయణపేట,జనవరి 31, ( నగరనిజం ):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ఓర్వలేక ఫామ్ హౌస్ లోనే ఉండిపోయిన కేసీఆర్. ఒక్కసారిగా ఈరోజు ఒక్క దెబ్బ కొడతా అది బలంగా కొడతా అని పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నారు. అసలు ఈ మాటల వెనక అసలు నిజం నిన్న కెసిఆర్ గారి కూతురు కవిత కేరళ లిక్కర్ మాఫియా స్కాం బయటపడుతుందని ఉద్దేశంతో ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ప్రజలను దాని నుండి మరిపించడానికి డైవర్ట్ పాలిటిక్స్ కి తెర లేపారు అనీ అన్నారు శుక్రవారం నారాయణపేట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల్లో అధికారంలో ఉండి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులా కుప్పగా మార్చి నేడు గొప్ప గొప్ప మాటలు మాట్లాడుతున్నారు. లిక్కర్ స్కాంలో అరెస్టయి జైల్లో ఉండి ఒక ముఖ్యమంత్రిని జైలుకు పంపించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారి కూతురు కవిత అన్న విషయాన్ని మర్చిపోయినట్టున్నారు. ఇప్పుడు మళ్లీ కేరళలో లిక్కర్స్ స్కాం లో తన కూతురు పేరు బయటపడడంతో ఉన్న పరువు కాస్త ఎక్కడ పోతుందో అనే నిరాశలో కెసిఆర్ మాట్లాడినట్టున్నారు. తెలంగాణలో డైవర్ట్ పాలిటిక్స్ కి తెర లేపారు. ప్రతిపక్ష నేతగా ఒక్కసారి అసెంబ్లీకి రాకుండా ఫామ్ హౌస్ లోనే ఉండి పత్రిక ప్రకటన ఇవ్వడమే దీనికి ఉదాహరణగా కనబడుతుంది. కాబట్టి ఇప్పటికైనా ప్రతిపక్ష నేతగా ప్రజల్లోకి అసెంబ్లీకి రావాలని అన్నారు. అంతేతప్ప తమ కూతురు కొడుకు జైళ్ళకు పోతారేమో అని తెలంగాణ ప్రజలను డైవర్ట్ పాలిటిక్స్ కి తెరలేపి ఇలాంటివి ప్రకటనలు ఇస్తున్న కేసీఆర్ ఇప్పటికైనా ప్రజల్లోకి అసెంబ్లీకి రావాలని అని అన్నారు. కాబట్టి తెలంగాణ ప్రజలు ఈ విషయాన్ని గ్రహించాలిఅని అన్నారు.

# హెచ్‌యూజే సంఘం పేరును అక్రమంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

- **కార్మిక శాఖ అడిషినల్ కమిషనర్ గంగాధర్ కు హెచ్ యూజే నేతల ఫిర్యాదు**



హైదరాబాద్, జనవరి 31(నగరనిజం న్యూస్ )హైదరాబాద్ గడ్డపై తొలిసారి ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక జర్నలిస్టుల సంఘం “హైదరాబాద్ యునియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూ జే. రి.నెం. - 2794.) పేరును అనధికారికంగా ఉపయోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్ యూ జే ప్రతినిధి బృందం కార్మిక శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. రిజిస్టర్డ్ హెచ్ యూజే సంఘం అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ నేతృత్వంలో ప్రతినిధి బృంధం శుక్రవారం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్, జాయింట్ కమిషనర్ సునీత గోపాల్ దాస్ తో సమావేశమయ్యారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి హెచ్ యూ జే నిఖార్సుగా పనిచేస్తున్నదని చెప్పారు. తెలంగాణ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యూ డబ్ల్యూ జే) సంఘం తమ హైదరాబాద్ యూనిట్ కు అనధికారికంగా ‘హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూ జే ) పేరును ఉపయోగిస్తున్నారని వారికి ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించిన ఆధారాలు అందజేశారు. ఇండియన్ ట్రేడ్ యునియన్ యాక్టు, 1926 ప్రకారం 2007వ సంవత్సరం జూన్ 27న కార్మిక శాఖలో హెచ్ యూ జే రిజిస్ట్రేషన్ జరిగిందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అనుబంధ సంఘంగా హెచ్ యూ జే కొనసాగుతోందని వారికి వివరించారు. అనధికారికంగా తమ సంఘం హెచ్ యూ జే పేరు వాడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్ ను కోరారు. దీంతో ఆయన స్పందించి విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గంగాధర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ యూజే ట్రెజరర్ బి.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గంద్ర నవీన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ సీహెచ్ మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు ఎం.రమేష్, జి. రేణయ్య, జాయింట్ సెక్రెటరీలు ఎం.జీవన్ రెడ్డి, అచ్చిన ప్రశాంత్, టీడబ్లూజేఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ విజయానంద్, నాయకులు హరి ప్రసాద్, రోజారాణి, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలు నివారించాలి

- **మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్**



**ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో డ్రైవర్లను సన్మానిస్తున్న ఎస్సై ఉదయభాస్కర్, డీఎం కవిత తదితరులు.**

హైదరాబాద్ జనవరి 31 (నగ్తరనిజం న్యూస్ ): ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించి ప్రమాదాలను పూర్తిగా నివారించాలని మేడిపల్లి ఎస్సై ఉదయభాస్కర్ తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో రోడ్డు భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం డిపో మేనేజర్ కే కవిత ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది. డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయటం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని, నిరంతరం అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని కోరారు. ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలు నడపటం వల్లనే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం జరుగుతుందని చెప్పారు. రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి నిబంధనలను పాటించాలన్నారు. డిపో మేనేజర్ కే కవిత మాట్లాడుతూ డ్రైవర్లు మానసిక ప్రశాంతతతో విధులు నిర్వర్తించాలని, సెల్ఫోన్ డ్రైవింగ్, మద్య సేవించి డ్రైవింగ్ చేయరాదని సూచించారు. వాహనాలలో ప్రయాణించే అందరి ప్రాణాలు డ్రైవర్ల చేతులలో ఉంటాయని, అలాంటి డ్రైవర్ నిరంతరం అప్రమత్తత, బాధ్యతతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఉత్తమ డ్రైవర్లను శాలువాలతో సత్కరించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ చంద్రమౌళి, డిపో ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# వరంగల్ బిసి రాజకీయ యుద్ధభేరికి కదలిరండి

- బాయ్ బాయ్ ఓసి జైజై బిసి అంటూ బీసీలు గర్జించాలి
- తీన్మార్ మల్లన్న ఉప్పల్ నియోజకవర్గం టీం బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు



హైదరాబాద్ జనవరి 31 (నగరనిజం న్యూస్) : హాలో బిసి చలో వరంగల్ బిసి రాజకీయ యుద్ధభేరికి రాష్ట్రము లోని బిసి లందరూ కదలిరావాలని తీన్మార్ మల్లన్న టీం ఉప్పల్ నియోజకవర్గం టీం బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపు నిచ్చారు..ఫిబ్రవరి 2 వ తేది ఆదివారం మధ్యాహ్నం రెండు గంటలకు వరంగల్ ఆర్ట్స్ కాలేజీ మైదానంలో భారీ బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఇక మీ ఆటలు సాగవు అంటూ బీసీల కోసం అహర్నిశలు కష్టపడుతూ బీసీ రాజ్యాధికారం కోసం బీసీల అందరిని ఏకం చేస్తూ ముందుకు సాగుతున్న గర్జించే నాయకుడు మన తీన్మార్ మల్లన్న నాయకత్వాన్ని బలపరుస్తూ అధిక సంఖ్యలో సభను జయప్రదం చేయడానికి లక్షలాదిగా తండోపతండాలుగా కదలి రావాలని బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ పిలుపునిచ్చారు. ఇంకెన్నాళ్లు బానిస ఈ బానిస బతుకులు గత 75 సంవత్సరాల నుండి మా ఓట్లతో సీట్లు ఎక్కుతున్న అగ్రకులస్తులారా మీ ఆటలు ఇక సాగవు మేమెంతో మాకంత ఓట్లు మావే సీట్లు మావే కావున ఇకనైనా బిసి ఎస్సి ఎస్టి అందరము ఏకమై రాజ్యాంగ ద్వారా రాజ్యాధికారం సాధిద్దామన్నారు. బీసీలో జోష్ నింపిన మన అన్న తీన్మార్ మల్లన్న బరిలోకి దిగినంతవరకే మనకు బెదిరింపులు ఒక్కసారి దిగాక ఎదిరించుడే అని అన్నారు. అందరికీ మనోధైర్యాన్ని నింపుతున్న ధైర్యశాలి ప్రజ్ఞశాలి మన తీన్మార్ మల్లన్న బీసీలంతా ఏకమయ్యే సమయం ఆసన్నమైంది ఈ అవకాశమును అందరం సద్వినియోగం చేసుకొని ఒకే ఆయుధంగా మార్చుకొని రాజ్యాధికారమును కైవసం చేసుకుందా మన్నారు.రాబోయే స్థానిక సంస్థ ఎలక్షన్లు మన బీసీల ఓట్లు మనమే చేసుకొని సత్తా చాటుదాం గత 75 సంవత్సరాల నుంచి అగ్రకులస్తుల ఆధిపత్యానికి గురై నలిగిపోయినాం రాబోయే అసెంబ్లీ ఎలక్షన్లో తెలంగాణలో బీసీ తొలి ముఖ్యమంత్రి తీన్మార్ మల్లన్న చేయటానికి నడుము బిగించి కదము తొక్కుతూ ముందుకు సాగుదామన్నారు. బాయ్ బాయ్ ఓసి జైజై బిసి అంటూ బీసీలు గర్జించాలని పిలుపునిచ్చారు.

# విద్యార్థులకు బహుమతుల ప్రధానం



నారాయణపేట,జనవరి 31,( నగర నిజం ): నారాయణ పేట జిల్లా కేంద్రంలో గ్రౌండ్ స్కూల్లో రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస మరియు చిత్రలేఖన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శుక్రవారం స్థానిక గ్రౌండ్ స్కూల్ లో డిస్టిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ మెగా గాంధీ గారు మరియు నారాయణపేట సిఐ శివశంకర్ గారు, ఎస్ఐ వెంకటేశ్వర్లు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది.విద్యార్థులు రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఇప్పటినుండి అవగాహన కలిగి ఉండడం చాలా ముఖ్యమైనది చిన్నప్పటినుండి రోడ్డు భద్రతా నియమాలను నేర్పడం వల్ల వారు భవిష్యత్తులో బాధ్యతయుతంగా వ్యవహరించవచ్చని తెలిపారు.

# రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

- విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలి



నారాయణపేట,జనవరి 31, ( నగర నిజం):ధన్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రమేష్ ఆధ్వర్యంలో మోడల్ స్కూల్ ధన్వాడ టౌన్ లో, దామరగిద్ద పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కాన్కుర్తి ప్రభుత్వ పాఠశాలలో నారాయణపేట ఎస్సై వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం గ్రౌండ్ స్కూల్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు భద్రత నియమాలు తదితర విషయాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు మాట్లాడుతూ... విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థినీ విద్యార్థులు తమ తల్లిదండ్రులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలాగా, మరియు ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ డ్రైవింగ్ చేసేలా చూడాలన్నారు. వాహనాలు నడిపేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా ఉండి ఏదైనా ప్రమాదం జరిగిన సమయం లో ఇన్సూరెన్స్ వర్తించదు కాబట్టి ఇన్సూరెన్స్ గడువు ముగియక ముందే దానిని రినివల్ చేసుకోవాలని సూచించారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని ఎస్ఐ గారు తెలిపారు. పోలీస్ జరిమానాలు అనేవి వాహనదారులకు ఒక హెచ్చరిక లాంటిదని కాబట్టి వాహనదారులు రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులచే రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమం లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌యూజే సంఘం పేరును అక్రమంగా వినియోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోండి

### కార్మిక శాఖ అడిషినల్ కమిషనర్ గంగాధర్ కు హెచ్ యూజే నేతల ఫిర్యాదు



హైదరాబాద్, జనవరి 31(నగరనిజం న్యూస్ ): హైదరాబాద్ గడ్డపై తొలిసారి ప్రభుత్వ గుర్తింపు పొందిన స్థానిక జర్నలిస్టుల సంఘం "హైదరాబాద్ యునియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్ యూ జే. రి.నెం.- 2794.) పేరును అనధికారికంగా ఉపయోగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని హెచ్ యూ జే ప్రతినిధి బృందం కార్మిక శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసింది. రిజిస్టర్డ్ హెచ్ యూజే సంఘం అధ్యక్షులు బి అరుణ్ కుమార్, కార్యదర్శి బి జగదీశ్వర్ నేతృత్వంలో ప్రతినిధి బృంధం శుక్రవారం కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్, జాయింట్ కమిషనర్ సునీత గోపాల్ దాస్ తో సమావేశమయ్యారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళుతూ వాటి పరిష్కారానికి హెచ్ యూ జే నిఖార్సుగా పనిచేస్తున్నదని చెప్పారు. తెలంగాణ యునియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ యూ డబ్ల్యూ జే) సంఘం తమ హైదరాబాద్ యూనిట్ కు అనధికారికంగా 'హైదరాబాద్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (హెచ్‌యూజే ) పేరును ఉపయోగిస్తున్నారని వారికి ఫిర్యాదు చేశారు. దానికి సంబంధించిన ఆధారాలు అందజేశారు. ఇండియన్ ట్రేడ్ యునియన్ యాక్టు, 1926 ప్రకారం 2007వ సంవత్సరం జూన్ 27న కార్మిక శాఖలో హెచ్ యూ జే రిజిస్ట్రేషన్ జరిగిందని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) అనుబంధ సంఘంగా హెచ్ యూ జే కొనసాగుతోందని వారికి వివరించారు. అనధికారికంగా తమ సంఘం హెచ్ యూ జే పేరు వాడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని వారు కార్మిక శాఖ అదనపు కమిషనర్ డా.గంగాధర్ ను కోరారు. దీంతో ఆయన స్పందించి విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని గంగాధర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో హెచ్ యూజే ట్రెజరర్ బి.రాజశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గండ్ర నవీన్, నేషనల్ కౌన్సిల్ మెంబర్ సీహెచ్ మధుకర్, హెచ్ యూజే ఉపాధ్యక్షులు ఎం.రమేష్, జి. రేణయ్య, జాయింట్ సెక్రెటరీలు ఎం.జీవన్ రెడ్డి, అచ్చిన ప్రశాంత్, టీడబ్లూజేఎఫ్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ విజయానంద్, నాయకులు హరి ప్రసాద్, రోజారాణి, పలువురు సీనియర్ జర్నలిస్టులు ఉన్నారు.

# ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావం విద్యార్థి లోకానికి శుభ సూచకం అని దిగంబర్ కాంబ్లీ



ఖమ్మం:జనవరి 31(నగర నిజం ప్రతి నిది )నగరంలోని బైపాస్ రోడ్ లో గల రామకృష్ణ ఫంక్షన్ హాల్ అంబేద్కర్ సభా ప్రాంగణంలో ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఆవిర్భావ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి పణితి రమేష్ బాబు అధ్యక్షత వహించగా మాల విద్యార్థి సంఘ నాయకులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ శాసనమండలి సభ్యులు జాతీయ మాల మహానాడు అధ్యక్షులు జూపూడి ప్రభాకర్ రావు, జాతీయ మాల మహానాడు అధ్యక్షులు గండమల్ల చెన్నయ్య, సమతా సైనిక్ దళ్ భారతదేశ ఉపాధ్యక్షులు దిగంబర్ కాంబ్లీ ముఖ్యులుగా హాజరైనారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనమండలి సభ్యుడు జూపూడి ప్రభాకర్ రావు మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలకు విద్యార్థి సంఘాలు ఉన్నప్పటికీ జాతిని మేల్కొల్పే భాగంలో మాల విద్యార్థులు హాస్టల్లో, గురుకులాల్లో చదువుకున్న వారు ఎవరైతే ఉన్నారో వారు గొప్ప ఆలోచన తోటి వారి యొక్క ఆలోచనలో నుంచి పుట్టినటువంటి ఈ ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా తెలుగు రాష్ట్రాలలో వారి యొక్క సేవలు ఉపయోగపడాలని అభిలాసించారు. సమయం నగదు మేధో సంపతి ఈ మూడింటిలో ఏదో ఒకటి తన జాతి కోసం కేటాయించినట్లయితే ఈ సమాజంలో ఆ జాతి మనుగడ ఎంతో బాగుంటుందని అభివర్ణించడం జరిగింది . అదేవిధంగా ప్రతి మనిషి తన జీవితంలో చదువు అనే ఆయుధాన్ని ముందు పెట్టుకున్నట్లైతే విజ్ఞాన ఘనిని ఆస్వాదించినట్లయితే తను అనుకున్న లక్ష్యాలు తను అనుకున్న మైలురాళ్లు దాటే అవకాశం ఉందని పేర్కొన్నారు. సమతా సైనిక్ దళ్ దేశ ఉపాధ్యక్షులు దిగంబర కాంబ్లీ మాట్లాడుతూ మాల జాతి ఔన్నత్యాన్ని మాల జాతి పౌరుషాన్ని మాల జాతి చరిత్రను చాలా చక్కగా వివరిస్తూ ఈ యొక్క తన జాతిని తన జాతి యొక్క పూర్వపరాలను విద్యార్థి దశనుంచే తెలుసుకొని జాతిలో గొప్ప వ్యక్తులుగా పేరు పొందాలని తద్వారా సమాజానికి ఉపయోగకరంగా ఉండాలని పేర్కొన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షులు జి చెన్నయ్య మాట్లాడుతూ మనువాదులతో ఫొత్త పెట్టుకున్న మందకృష్ణ మాలల మీద విషం చిమ్మటం మానుకొని, 341 అధికరణ ద్వారా రాజ్యాంగ సవరణ చేసుకొని మీకు చేతనైతే నీ మోడీతో పార్లమెంట్లో చట్ట సవరణ చేపించుకో కానీ మాలల మీద విషయం చిమ్మితే ఖబర్దార్ అంటూ తీవ్రంగా ధ్వజమెత్తారు. చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయి కానీ మళ్లీ నీ జాతిని డప్పు కొట్టే కాడికి తీసుకెళ్లి ఉద్యోగాలు రాలేదని మొసలి కన్నీరు కారుస్తూ జాతిని అడ్డం పెట్టుకొని నీవు ప్రజాక్షేత్రంలో ఎంతో కాలం మనగడం సాధించలేవని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ మాల మహానాడు ఉమ్మడి జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి రాష్ట్ర కోకన్వీనర్ పల్లా రాజశేఖర్, ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గుండేటి రమేష్, తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ మాల జిల్లా నాయకులు జంగం లక్ష్మణరావు, ప్రసాద్, డా బి ఆర్ అంబేద్కర్ సంగం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, ప్రగతిశీల మాల విద్యార్థి సమాఖ్య గౌరవ అధ్యక్షులు మర్రి ప్రకాష్, గార్లపాటి రవి, జి కృష్ణ, అధ్యక్షుడు దాసరి వీరబాబు, ఉపాధ్యక్షులు పనికి పాపారావు గండమల్ల ప్రభాకర్ రావు జాయింట్ సెక్రెటరీ పాలకుర్తి భాస్కర్, పనితీ రమేష్ బాబు నందికోల బాలకృష్ణ, బుర్రి నరసింహారావు ముత్తమాల ప్రకాష్ గోరంట్ల వెంకటేశ్వర్లు పూరేటి వెంకటేశ్వర్లు హరీష్ దామాల రామారావు గుజ్జు కృష్ణ వరికుటి మోహన్, కందుల చంద్రయ్య ఆటాపాట పాగి వెంకన్న, కొరివి దయానంద్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యాన్ని పరిశీలించిన రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు



**(ఖమ్మం :నగర నిజం ప్రతి నిది ):ఖమ్మం జిల్లా వైరా లోని గిడ్డంగుల సంస్థ గోడౌన్ లను రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు సందర్శించారు.. గోడౌన్ లో ఉన్న నిల్వలను వారు పరిశీలించారు..కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే రేషన్ దుకాణాల ద్వారా కార్డుదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనుంది..గిడ్డంగుల సంస్థ గోడౌన్ లో మిల్లర్లు అప్పగిస్తున్న బియ్యాన్ని నిల్వ చేస్తున్నారు..ఈ బియ్యాన్ని రాయల నాగేశ్వరరావు పరిశీలించారు.**

# తెలంగాణ ఆర్థిక సంక్షోభం - ఆర్థిక ఎమర్జెన్సీ తప్పనిసరి

- రాష్ట్ర ఖజానా ఖాళీ ఉద్యోగుల జీతాలకూ సమస్యే..
- కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు ప్రజాధనం దుర్వినియోగం
- దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం
- పెట్టుబడుల ఆహ్వానం కేవలం మాటల మూటలే
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలి
- గవర్నర్‌కు బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విజ్ఞప్తి



హైదరాబాద్ జనవరి 31 (నగర నిజం న్యూస్ )తెలంగాణ ధనిక రాష్ట్రంగా ఏర్పడినప్పటికీ, గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో విఫలమై, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ విమర్శించారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న తప్పుడు ఆర్థిక నిర్ణయాలు, దుబారా ఖర్చులు, రాజకీయ నియామకాలు, కోట్లాది రూపాయల ప్రజాసొమ్ముతో అడ్వర్టైజ్ మెంట్ల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, తక్షణమే రాష్ట్రంలో ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాల్సిన అవసరమన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నామని.. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్తామని ఎన్వీఎస్ఎస్ తెలిపారు.

**• రాష్ట్ర ఖజానా ఖాళీ ఉద్యోగుల జీతాలకూ సమస్యే..**

రాష్ట్ర ప్రభుత్వం ఖజానా గుల్లకావడంతో ఉద్యోగులకు జీతభత్యాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడింది. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి మించి రాష్ట్రం చేరుకోవడమంటే ప్రమాదఘంటికలను తెలియజేస్తోంది. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ రకమైన దిగజారిన ఆర్థిక దుస్థితి లేదన్న విషయాన్ని తెలియజేస్తున్నామని ప్రభాకర్ వెల్లడించారు. అయితే, వన్ ట్రిలియన్ వ్యవస్థ దిశగా ముందుకెళ్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. నెలవారీ అప్పుల ప్రణాళికతో ముందుకెళ్తూ, త్రైమాసికం, అర్ధవార్షికం, వార్షిక ఆదాయ వనరులను సమకూర్చుకునే విషయాన్ని కూడా పూర్తిగా గాలికొదిలేశారని ఆయన విమర్శించారు. అదేవిధంగా గత బడ్జెట్ వివరాలను గమనిస్తే.. పన్నుల ఆదాయం, పన్నేతర ఆదాయం, బయట నుంచి వచ్చే అప్పులన్నీ చూసకుంటే.. నికరంగా తగ్గకుండా వచ్చేది కేవలం కేంద్ర ప్రభుత్వం నుంచి వస్తున్న గ్రాంట్ల ద్వారానేనని పక్కాగా తెలియజేశారు. కొత్త అప్పుల కోసం బ్యాంకులను బెదిరించడం రాష్ట్ర ఆర్థిక సంక్షోభాన్ని ప్రతిబింబిస్తోంది. వివాదాల్లో ఉన్న భూములు, న్యాయ చిక్కుల్లో ఉన్న భూములను కార్పొరేషన్లకు కేటాయించి, వాటిని తనఖా పెట్టి రుణం పొందాలని చూస్తున్నారు. కార్పొరేషన్లకు కేటాయించిన భూముల ద్వారా కొత్త అప్పులు ఇవ్వకుంటే.. తమ బ్యాంకులలో ప్రభుత్వ అకౌంట్లను తప్పించి, డిపాజిట్లు తీసేస్తామని బెదిరిస్తున్నట్లుగా తెలుస్తోంది. కొత్త అప్పుల కోసం బ్యాంకుల ఉన్నతాధికారులను బెదిరింపులకు గురిచేయడం దుర్మార్గం. కార్పొరేషన్లకు కేటాయించిన భూములతో బ్యాంకులపై ఒత్తిడి తెచ్చి రుణం పొందాలనుకోవడం అనైతికమని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తెలిపారు.

**• కార్పొరేషన్లు, రాజకీయ నియామకాలు ప్రజాధనం దుర్వినియోగం**

కాంగ్రెస్ ప్రభుత్వం 35 కొత్త కార్పొరేషన్లకు రాజకీయ నియామకాలు చేసింది. ఈ నియామకాల కారణంగా కొత్తగా ఆఫీసులు, సలహాదారులు, ఇతర సిబ్బంది జీతభత్యాలు, గౌరవ వేతనాలతో భారం ఖజానాపై పడింది. ప్రజాసొమ్మును దుర్వినియోగం చేయడంపైనే రాష్ట్ర ప్రభుత్వం ఆధారపడింది.

**• దుబారా ఖర్చులతో ప్రజాసొమ్ము దుర్వినియోగం**

రాష్ట్ర ప్రభుత్వం కొత్త కార్యక్రమం లేదా సంక్షేమ పథకాల ప్రచారానికి కోట్లాది రూపాయలు ఖర్చు చేయడం అనవసరం. రాష్ట్ర ఆదాయం పెరగడం లేదు, కానీ ప్రభుత్వం భారీ వ్యయాలకు పాల్పడుతోందని ఎన్వీఎస్ఎస్ మండిపడ్డారు. నెలనెలా పాలన గడవాలంటే ఎంత అప్పు చేయాలనే దానికోసం ప్రత్యేకంగా క్యాలెండర్ సిద్ధం చేసుకోవడం విచారకరం. రాష్ట్ర ప్రభుత్వ తీరుతో తెలంగాణ రాష్ట్రం ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారే ప్రమాదం ఉంది. ధనిక రాష్ట్రంగా ఏర్పడ్డ తెలంగాణలో ప్రభుత్వ ఆస్తులు కరిగిపోతున్నాయి. కాని రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రుల ఆస్తులేమో పెరిగిపోతున్నాయని ఆరోపణలు గుప్పించారు. రాష్ట్ర ప్రభుత్వం దుబారా ఖర్చులను ఆపాలంటే, ఖజానా గుల్లకాకుండా చూడాలని, ఆదాయ వనరులను సరిగ్గా ఖర్చుపెట్టాలని, రానున్న 2-3 నెలలు చాలా క్లిష్టమైనవని ఆయన సూచించారు.

**• పెట్టుబడుల ఆహ్వానం కేవలం మాటల మూటలే**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి కొత్త పెట్టుబడుల విషయంలో వివిధ విదేశీ కంపెనీలు, సంస్థలతో ఎంవోయూలు కుదుర్చుకున్నట్లు చెబుతున్నప్పటికీ, రాష్ట్రంలో గత ఏడాది కాలంలో ఎక్కడా కొత్త కంపెనీలు ప్రారంభించిన దాఖలాల్లేవు. కొత్త పరిశ్రమలు ఏర్పడకపోవడం ఆర్థిక విధానాల వైఫల్యాన్ని స్పష్టంగా ఎత్తిచూపుతోంది. రాష్ట్ర ఆర్థిక స్థితిగతులపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలి. ఆర్థికవేత్తలతో సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. రాజకీయ నియామకాలను రద్దు చేసి, దుబారా ఖర్చులను ఆపాలి. తెలంగాణ ప్రజల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గమనించి, తక్షణమే ఆర్థిక ఎమర్జెన్సీ ప్రకటించాలని గవర్నర్‌కు విజ్ఞప్తి చేస్తున్నాం. ఇదే విషయాన్ని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికీ తీసుకెళ్లి, రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం, పరిస్థితులపై ఫిర్యాదు చేస్తామని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ స్పష్టం చేశారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# విద్యుత్తు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన



జనవరి :31(నగర నిజం ప్రతి నిది )ఖమ్మం ఎస్.ఈ కార్యాలయం లో చండీగర్ ఉత్తరప్రదేశ్ లో విద్యుత్తు , ప్రైవేటీకరణ వ్యతిరేక ముగా మధ్యాహ్న భోజన విరామ సమయంలో నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇంజనీర్స్ అండ్ ఎంప్లాయిస్ ఖమ్మం జేఏసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని జరిపినారు . ఈ సందర్భంగా మాట్లాడిన వక్తలు ప్రైవేటీకరణ జరపడానికి కేంద్ర ప్రభుత్వం శరవేగంగా కింద పావులు పలుకుతున్నదని , దొడ్డి దారిన అమలు చేయాలని చూస్తున్నదని నిర్బంధాలను విధిస్తూ వేధిస్తుందని , ఎస్మా ను ప్రయోగించినదని దీనిని వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు . ఈ కార్యక్రమంలో కన్వీనర్ డివిజనల్ ఇంజనీర్ హీరా లాల్ , డివిజనల్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు ,అకౌంట్ ఆఫీసర్ మురళి , యూనియన్ నాయకులు మందడపు సత్యనారాయణ , ఎం ప్రసాద్ , రవి కుమార్ , నరేష్ , కె నాగేశ్వరరావు , ఆర్ సత్యనారాయణ , శ్రీధర్ , రజని , మానస , ఖైరున్నీ సా తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులకు బహుమతుల పంపిణీ




నారాయణపేట,జనవరి 31, (నగరనిజం ):జాతీయ రహదారి భద్రత వారోత్సవాల భాగంగా జడ్.పి.హెచ్.ఎస్ జాజాపూర్ పాఠశాల విద్యార్థులకు రోడు భద్రత విషయాల గురించి అవగాహన కలిగించడం జరిగింది . అందులో భాగంగా 18 సంవత్సరాల లోపు ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఎవరు కూడా టూ వీలర్ ,ఫోర్ వీలర్ నడప కూడదు నడిపితే చట్ట రీత్యా నేరమని ,జైలు శిక్ష కూడా అనుభవించాల్సి ఉంటుంది అని వివరించడం జరిగింది అదేవిధంగా టు వీలర్ నడిపేటప్పుడు కచ్చితంగా హెల్మెట్, ఫోర్ వీలర్ నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించ వలెనని మీ తల్లిదండ్రులకు చెప్పాలి రోడ్డు నియమాల గురించి నాటిక రూపంలో మీ గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని , ట్రాఫిక్ రూ ల్స్ పాటిద్దాం రోడ్డు ప్రమాదాలను నివారిద్దాం అని విద్యార్థులకు జిల్లా అధికారి ఆర్టీవో శ్రీమతి మేఘా గాంధీ గారు ,శ్రీ శివ రాములు సీఐ గారు , నారాయణపేట రూరల్ ఎస్సై రాముడు గారు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎస్ భారతి మేడం గారు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది

# బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటుంది

- **కార్యకర్త చాకలి నర్సిములు మృతిచెందిన విషయాన్ని తెలుసుకొని సతీమణి లక్ష్మికి రూ. 2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన**
- **మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి**



నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 31 :బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తలకు, నాయకులకు బీఆర్ఎస్ పార్టీ అనునిత్యం వెన్నంటూ ఆపద సమయంలో అండగా ఉంటుందని తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి అన్నారు. పెద్దేముల్ మండలం అడ్కిచర్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త చాకలి నరసింహులు గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగిన నర్సింలకు రూపాయలు 2.లక్షల ఇన్సూరెన్స్ మంజూరు కాగా దానికి సంబంధించిన చెక్కును పైలెట్ రోహిత్ రెడ్డి శుక్రవారం రోజు నర్సింలు సతీమణి లక్ష్మికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కోహీర్ శ్రీనివాస్, సర్పంచ్ జనార్ధన్ రెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ హాస్పటల్‌లో మౌలిక సదుపాలు కల్పించాలని

- **ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా**
- **ప్రగతిశీల మహిళా సంఘం, ప్రగతిశీల యువజన సంఘం,**
- **పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మి.**
- **పి వై ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్**




నారాయణపేట,జనవరి 31, ( నగర నిజం ):ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్ని రకాల వ్యాధులకు వైద్యం వెంటనే అందించాలని మరియు ప్రైవేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడిని అరికట్టాలని నిబంధనలు పాటించని ప్రైవేట్ హాస్పటల్ యాజమాన్యాల పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఈరోజు నారాయణపేట జిల్లా వైద్యాధికారి కార్యాలయం డిఎంహెచ్ఓ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించి మరియు డిఎంహెచ్ఓ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా లిప్రగతిశీల మహిళా సంఘం పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయలక్ష్మిప్రగతిశీల యువజన సంఘం పి వై ఎల్ ప్రధాన కార్యదర్శి ప్రతాప్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పాలకులు మారిన ప్రభుత్వాసుపట్ల పరిస్థితులు మాత్రం మారడం లేదన్నారు జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు లేవని అన్ని రకాల వ్యాధులకు డాక్టర్లు నియమించడం లేదని వారు అన్నారు దీనికి తోడు ప్రైవేట్ హాస్పిటల్ లో పేద ప్రజలు వెళ్లడం వలన అనవసరమైన టెస్టుల పేరుతోటి స్కానింగ్ ల పేరు తోటి ఇబ్బంది పెడుతూ ఇష్టంగా మందులు రాస్తూ ఫీజుల దోపిడీకి గురి చేస్తున్నారన్నారు జిల్లాలో వైద్య సౌకర్యాల పైన కలెక్టర్ గారు జిల్లా వైద్య అధికారి గారు ప్రతి హాస్పటలు పరిశీలించాలని రోగులతో మాట్లాడాలని వారి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు ప్రభుత్వాసుపత్రిలో డెలివరీ కి వెళ్ళిన మహిళలకు సరైన టైంలో వైద్యం అందించడం లేదు ఈరోజు టెస్టులు చేస్తే రేపు రిపోర్ట్ ఇస్తామంటున్నారు రోగులకు సరిపడా బెడ్లు ఉండడం లేదు ఒకరి బెడ్ పైన ఒకరిని షిఫ్ట్ చేస్తున్నారు సరిపడా గదులు ఉండాలని స్కానింగ్ ఇతర పరికరాలన్నీ కూడా అందుబాటులో ఉండి వెంట వెంటనే రిపోర్ట్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాంప్రైవేట్ హాస్పిటల్ లో వాళ్లు తీసుకున్న అనుమతులు మేరకు బెడ్లు ఉండకుండా ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు పేషెంట్లు కూర్చోవడానికి కూడా జాగా లేని బిల్డింగ్లలో వైద్య సౌకర్యం అందిస్తున్నారని ఫీజులు దోసుకుంటున్నారని దీన్ని అరికట్టవలసిన బాధ్యత ప్రభుత్వం పైన అధికారుల పైన ఉందని వారన్నారు ఇతర ప్రాంతాలలో ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి మండల కేంద్రాలలో వైద్యులు అందుబాటులో ఉండే విధంగా చూడాలని గ్రామాలలో పట్టణాలలో హెల్త్ క్యాంపు నిర్వహించాలని అన్ని రకాల టెస్టులు చేసి వాళ్లకు మందులు ఇచ్చే విధంగా ప్రభుత్వం చూడాలని ఈ సందర్భంగా కోరుతున్నాం లేనియెడల జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా నాయకులు యాదగిరి పి వై ఎల్ జిల్లా కోశాధికారి రాము సహాయ కార్యదర్శి అంజప్ప జిల్లా కమిటీ మెంబర్లు ఎల్లప్ప బాలు మల్లేష్ శ్రీకాంత్ శ్రీను ఇస్మాయిల్ హన్మంతు ,పి ఓ డబ్ల్యు జిల్లా కోశాధికారి మహాదేవి. జిల్లా కమిటీ సభ్యులు సునీత, ఏ లక్ష్మి, అరుణ, రాధమ్మ, పద్మ గజాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**జనవరి 31,(నగరనిజం ప్రతినిధి) మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం గురకొండ గ్రామానికి చెందిన బోయ నాగమణి భర్త నాగన్న కు 32 వేల రూపాయల చెక్కును దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు దేవరకద్ర మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం రోజు అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంజిల్ రెడ్డి,గురకొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడుగు కృష్ణయ్య,మాజీ సర్పంచ్ దాసరి పంతులు ఉషానప్ప,హన్మంత్ రెడ్డి,కోన రాజశేఖర్,కుర్మయ్య,దాసరి శ్రీనివాసులు,దాసరి తిరుపతయ్య,దాసరి రామాంజనేయులు,గడుగు ఉషాన్న తదితరులు పాల్గొన్నారు.**

# దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎయిర్ కార్గో వెన్నెముక - ఏసీఎఫ్ఐ

- **శంషాబాద్ నోవాటెల్ హొటల్ లో ఏసీఎఫ్ఐ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో సౌత్ ఇండియా సదస్సు**
- **సదస్సును ప్రారంభించిన కస్టమ్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్, ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్**
- **దక్షిణ భారతదేశం నుండి సదస్సుకు హాజరైన ఎయిర్ కార్గో వ్యాపార దిగ్గజాలు**














రాజేంద్రనగర్, జనవరి 31(నగరనిజం ప్రతినిధి):దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధి లో ఎయిర్ కార్గో గుండెకాయ గా మారబోతోందా....? త్వరలోనే సామాన్యుడికి సైతం ఎయిర్ కార్గో సేవలు అందుబాటులోకి రాబోతున్నాయా...? అంటే అవుననే సమాధానం వస్తోంది. ఈ దిశగా అడుగులు వేస్తోంది ఎయిర్ కార్గో ఫోరం సౌత్ ఇండియా కమిటీ. ఇందులో భాగంగా దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో ఎయిర్ కార్గో సేవలను మరింతగా విస్తృతం చేయడం తో పాటు సామాన్యుడికి సైతం ఎయిర్ కార్గో సేవలను అందుబాటులోకి తెచ్చే విధంగా ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా చర్యలు వేగవంతం చేసింది.ఎయిర్ కార్గో సేవల్లో సౌత్ ఇండియా ప్రధాన భూమిక పోషిస్తుంది. ఈ నేపథ్యంలో ఎయిర్ కార్గో సేవలను మరింతగా విస్తృతం చేసేందుకు గాను రంగారెడ్డి జిల్లా శంషాబాద్ విమానాశ్రయం పరిధిలోని నోవాటెల్ హొటల్ వేదికగా ఎయిర్ కార్గో ఫోరమ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు సౌత్ ఇండియా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కస్టమ్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్,శంషాబాద్ విమానాశ్రయం సీఈవో ప్రదీప్ పాణికర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ సదస్సును ప్రారంభించారు. ఈ సదస్సుకు దక్షిణ భారతదేశం లోని ఎయిర్ కార్గో కు సంబంధించిన వివిధ రంగాలకు చెందిన వ్యాపార దిగ్గజాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి మాట్లాడిన కస్టమ్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సందీప్ ప్రకాష్.... భారతదేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎయిర్ కార్గో తో పాటు కస్టమ్స్ వ్యవస్థ వెన్నెముక వంటిదని అభిప్రాయపడ్డారు.దేశవ్యాప్తంగా విమానాశ్రయాల్లో కార్గో సేవల్లో వేగం పెంచడానికి కస్టమ్స్ ప్రధాన భూమిక పోషిస్తోందని ఆయన ప్రకటించారు. ఇందుకోసం కస్టమ్స్ క్లియరెన్స్ ప్రక్రియలో ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సందీప్ ప్రకాష్ వెల్లడించారు. దేశ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ఎయిర్ కార్గో తో పాటు కస్టమ్స్ విభాగం వెన్నెముకలా పని చేస్తోందని ఆయన పేర్కొన్నారు. విమానయాన రంగంతోపాటుఎయిర్ కార్గో లో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా హైదరాబాద్ తో పాటు దక్షిణాసియా ప్రాంతాల్లో ఎయిర్ కార్గో సేవల విస్తరణ చర్యలు చేపడుతున్నామని ప్రకటించారు.

**ఏప్రిల్ నాటికి కార్గో టెర్మినల్ విస్తరణ పూర్తి - ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్**

హైదరాబాద్ ఫార్మా హబ్ గా అవతరించిన నేపథ్యంలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగాశంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ప్యాసింజర్ టెర్మినల్ తో పాటు కార్గో టర్మినల్ ను మరింతగా విస్తరిస్తున్నట్లు ఎయిర్పోర్ట్ సీఈవో ప్రదీప్ పాణికర్ ప్రకటించారు. ఏప్రిల్ నాటికి కార్గో టెర్మినల్ విస్తరణ పనులు పూర్తవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రస్తుతమున్న కార్గో టెర్మినల్ 1.50 లక్షల టన్నుల కెపాసిటీకి సరిపోయే విధంగా నిర్మించడం జరిగిందని,అయితే కార్గో సేవలను మరింతగా విస్తృతం చేయడానికి ప్రస్తుతమున్న కార్గో టర్మినల్ ను 3 లక్షల టన్నుల కెపాసిటీకి సరిపోయే విధంగా విస్తరిస్తున్నట్లు సీఈఓ ప్రదీప్ పాణికర్ ప్రకటించారు. ప్రస్తుతం విస్తరణ పనులు శరవేగంగా పూర్తవుతున్నాయని, ఏప్రిల్ నాటికి విస్తరణ పనులు పూర్తవుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రపంచ దేశాలకు వ్యాక్సిన్ ఎగుమతి చేయడం ద్వారా హైదరాబాద్ నేడు ఒక ఫార్మా హబ్ గా అవతరించిందని సీఈవో ప్రదీప్ పాణికర్ పేర్కొన్నారు.

**ఎయిర్ కార్గో సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యం - ఏసీఎఫ్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ కమల్ జైన్**

దక్షిణ భారత దేశంలో ఎయిర్ కార్గో సేవలను మరింతగా అభివృద్ధి చేయాలన్నదే తమ ధ్యేయమని ఎయిర్ కార్గో ఫోరం ఇండియా హైదరాబాద్ చాప్టర్చైర్మన్ కమల్ జైన్ స్పష్టం చేశారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో దక్షిణ భారతదేశానికి చెందిన ఎయిర్ కార్గో ప్రధాన భూమిక పోషిస్తున్నాయని ఆయన చెప్పారు. అయితే త్వరలోనే తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్ లో మరిన్ని కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు కాబోతున్న నేపథ్యంలో కార్గో సేవలను మరింత విస్తృతం చేయాలని ఎయిర్ కార్గో ఫోరమ్ ఇండియా సంకల్పించిందని కమల్ జైన్ ప్రకటించారు. ఆ దిశగా చర్యలు చేపట్టడానికి నోవాటెల్ హొటల్ వేదికగా ఏసీఎఫ్ఐ సౌత్ ఇండియా సదస్సు నిర్వహించడం జరిగిందని చెప్పారు. మరోవైపు సామాన్యుడికి సైతం తక్కువ ధరలో కార్గో సేవలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో ఎయిర్ కార్గో ఫోరం సౌత్ ఇండియా సదస్సు నిర్వహిస్తున్నట్లు గరుడవేగ లాజిస్టిక్ సీఈవో, ఎయిర్ కార్గో ఫోరమ్ ఆఫ్ ఇండియా మెంబర్ సతీష్ లక్కరాజు చెప్పారు. దక్షిణ భారత దేశం తో పాటు పసిఫిక్ రీజియన్ లో అత్యుత్తమ ఎయిర్ కార్గో సేవలు అందించడంలో హైదరాబాద్ విమానాశ్రయం తో పాటు చెన్నై,బెంగళూరు, కొచ్చిన్ విమానాశ్రయాలు ముందున్నాయని ఆయన పేర్కొన్నారు. గడిచిన ఐదేళ్లలో దేశవ్యాప్తంగా కార్గో రంగం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. హైదరాబాద్ ఫార్మా హబ్ గానే కాకుండా భవిష్యత్తులో ఇంటర్నేషనల్ ప్యాకేజింగ్ క్యాపిటల్ గా అవతరించడం ఖాయమని సతీష్ లక్కరాజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరిక

- **బీఆర్ఎస్ కండువాతో పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి..**



నగరనిజం తాండూర్ ప్రతినిధి జనవరి 31: కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీని వీడి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని కండువాతో పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ..మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది..ఆరు గ్యారెంటీలపై గ్రామాల్లో ప్రజలు కాంగ్రెస్ నాయకులను నిలదీస్తున్నారు..స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు..మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని యాలాల మండలం పగిడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మల్లేష్, సాయిలు మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శుక్రవారం రోజు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బీఆర్ఎస్ కండువా కప్పి పైలెట్ రోహిత్ రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.దేవుడు లాంటి కేసీఆర్ ను వదులుకొని కాంగ్రెస్ పార్టీ వాళ్లకు ఓట్ల వేసినందుకు గ్రామాల్లో ప్రజలు బాధపడుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, సర్పంచ్ బసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిసి వసతి గృహాలకు వస్తువుల సరఫరాకు ఆహ్వానం

## అదనపు కలెక్టర్ పి అమరేందర్



నాగర్ కర్నూల్ జిల్లా జనవరి 31 (నగరనిజంప్రతినిధి ఎర్రం నాగేంద్రం ) కర్నూల్ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వసతి గృహాలు (28) బి.సి ప్రీమెట్రిక్ మరియు పోస్ట్ మెట్రిక్ వసతి గృహములకు అవసరమైన 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ప్రభుత్వము నుండి గుర్తింపు పొంది ట్రేడ్ లైసెన్స్ కలిగిన ఆసక్తి గల వ్యాపారస్తుల నుండి సీల్డు టెండర్ కోరనైనదని నగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ వసతి గృహాలకు 26 రకముల వంటపాత్రలు మరియు ఇతర సామాగ్రిని వసతి గృహములకు సరఫరా చేయుటకు ఆసక్తి గల వారు టెండర్ ప్రాసెసింగ్ ఫీజు క్రింద రూ.20,000/-ల జిల్లా బీసీ డెవలప్మెంట్ అధికారి నాగర్ కర్నూల్ %శ్రీ%వారి పేరు మీద డి.డి. రూపములో చెల్లించవలెను. టెండర్ షెడ్యూల్ ఫారమును జిల్లా వెనుకబడిన తరగతుల అభివృది అదికారి కార్యాలయము నాగర్ కర్నూల్ జిల్లాలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి ఫిబ్రవరి 6వ తేదీ వరకు ఉదయం 11.00 గంటల నుంచి సాయంత్రం 4 గంటలకు వరకు పొందవచ్చునన్నారు.పూర్తి చేసిన టెండర్ ఫారమును చివరి తేది. 07న సాయంత్రం 4.00 గంటలలోగా జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి, కార్యాలయము, నాగర్ కర్నూల్ జిల్లాలో ఏర్పాటు చేసిన సిల్డ్ బాక్స్ లో వేయగలరు. అట్టి టిండర్ ను అదనపు కలెక్టర్, (రెవెన్యూ) / చైర్మన్, జిల్లా కొనుగోలు కమిటీ, నాగర్ కర్నూల్ గారి కార్యాలయము యందు తేది. ఫిబ్రవరి 10న మధ్యాహ్నం 3.00 గంటలకు తెరువబడును. గడువు తరువాత వచ్చిన టెండర్ ఫారములు స్వీకరించబడవని అదనపు కలెక్టర్ పి అమరేందర్ శుక్రవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# రాజేంద్రనగర్‌లో చిన్నారిపై విరుచుకుపడ్డ వీధి కుక్కలు

- రోడ్డు దాటుతున్న చిన్నారి పై దాడి చేసి ఈడ్చుకెళ్లిన వీధి కుక్కలు
- చిన్నారికి తీవ్ర గాయాలు
- చిన్నారిని రక్షించిన స్థానికులు
- డైరీ ఫార్మ్ చౌరస్తా గోల్డెన్ హైట్స్ కాలనీలో ఘటన






రాజేంద్రనగర్, జనవరి 31(నగరనిజం ప్రతినిధి):విశ్వాసానికి మారుపేరైన శునకాలు చిన్నారుల ప్రాణాలు తీస్తున్నాయి. బరితెగించిన ఆంబోతుల్లా వీధిన పడుతున్న వీధి కుక్కలు.... చిన్నారుల పాలిట మృత్యువుగా మారుతున్నాయి. తాజాగా శుక్రవారం నాడు రాజేంద్రనగర్ పరిధిలోని గోల్డెన్ హైట్స్ కాలనీలో రోడ్డు దాటుతున్న ఓ చిన్నారి పై వీధి కుక్కలు విరుచుకుపడ్డాయి. ఒంటరిగా కనిపించిన చిన్నారిపై వీధి కుక్కలు దాడికి పాల్పడడంతో పాటు నోట కరుచుకొని ఈడ్చుకెల్లాయి. అయితే అదృష్టవశాత్తు ఈ విషయాన్ని గమనించిన స్థానికులు వీధి కుక్కల భారీ నుండి చిన్నారిని రక్షించడంతో ఆ పసికూన క్షణాల వ్యవధిలో తీవ్ర గాయాలతో ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటన అందరినీ కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళితే... శుక్రవారం ఉదయం రాజేంద్రనగర్ పరిధిలోని డైరీ ఫార్మ్ చౌరస్తా సమీపంలోని గోల్డెన్ హైట్స్ కాలనీలో ఓ చిన్నారి రోడ్డు దాటేందుకు ప్రయత్నించింది. అయితే రోడ్డుపై కాచుకు కూర్చున్న వీధి కుక్కలు ఒక్కసారిగా ఒంటరిగా కనిపించిన చిన్నారిపై దాడికి పాల్పడ్డాయి. కుక్కల భారీ నుండి తప్పించుకొని చిన్నారి పరిగెత్తగా వెంటనే లగెత్తిన వీధి కుక్కలు మీద పడి రంకెలేసాయి. అంతటితో ఆగకుండా చిన్నారి కాలిని నోటితో పట్టుకొని ఈడ్చుకెళ్ళాయి. వీధి కుక్కలు మీద పడి దాడి చేస్తుండడంతో ఆ చిన్నారి ఆ చేతనావస్థలో ప్రతిఘటించేందుకు విఫలయత్నం చేసింది. అయితే ఇంతలో అటుగా వెళుతున్న స్థానికులు వీధి కుక్కల దాడిని గమనించి కుక్కలను తరిమి కొట్టి చిన్నారిని రక్షించారు. వీధి కుక్కల దాడిలో చిన్నారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన అందర్నీ కంటతడి పెట్టించింది. తీవ్రగాయాల పాలైన చిన్నారిని స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

**• వీధి కుక్కలపై చర్యలేవి.. ప్రజల ఆగ్రహం**

వీధి కుక్కలు చిన్నారుల ప్రాణాలు తీస్తున్న అధికారులు ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు ఎక్కడో ఒకచోట వీధి కుక్కలు చిన్నారులతో పాటు పెద్దవారిని సైతం వదలకుండా విచక్షణారహితంగా దాడులకు పాల్పడుతున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీధి కుక్కలు స్వైర విహారం చేస్తుండడంతో ఒంటరిగా బయటికి వెళ్లాలన్నా, పసి పిల్లలను స్కూలుకు పంపాలన్నా ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జీహెచ్ఎంసీ అధికారులు ఇప్పటికైనా స్పందించి తక్షణమే వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

అన్న వీధి కుక్కల ఐటమ్ కాస్త బ్యానర్ ఐటమ్ గా హైలైట్ చేయండి... ఎండ్

# విద్యార్థి దశలో విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

- నేటి బాలలే రేపటి పౌరులుగా, ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ
- ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి





నగర నిజం తాండూర్ ప్రతినిధి జనవరి 31 :::యాలాల్ మండలంలోని అగ్గనూర్, యాలాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణానికి విద్య మరియు సంక్షేమ మౌలిక వసతుల కార్పోరేషన్ ద్వారా మంజూరైన రూ.54 లక్షలతో నాలుగు అదనపు గదుల శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.విద్యార్థులు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారుపలు సాంస్కృతిక కార్యక్రమాలతో అగ్గనూర్ విద్యార్థులు అలరించారు.

**• ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...**

సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా అద్భుతమైన ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను ఎమ్మెల్యే అభినందిస్తూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా చక్కటి ప్రదర్శన చేశారని కొనియాడారు.క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్య అన్నింటిలో అగ్గనూర్ విద్యార్థులు ప్రతిభా కనబర్చడం హర్షించదగ్గ విషయమని అన్నారు.నేటి విద్యార్థులు మార్కులు, పరీక్షల కోసం కాకుండా జ్ఞానం సంపాదించే విధంగా విద్యార్థులు కృషి చేయాలి. ప్రతి విద్యార్థి ఏదో ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని లక్ష్య సాధన కోసం నిరంతరం శ్రమించాలి.జన్మనిచ్చిన తల్లిదండ్రులను, చదువు నేర్పిన గురువులను, పెద్దలను గౌరవించడం విద్యార్థులు విధిగా అలవాటు చేసుకోవాలి.రాష్ట్రంలో ప్రజా పాలనలో విద్యకు పెద్దపీట వేయడం జరిగింది.యాలాల్ మండలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయడం జరుగుతుందిప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడం జరిగింది.సంక్షేమ హాస్టళ్లు విద్యార్థులకు మెస్ కాస్మోటిక్స్ చార్జీలు పెంచడం జరిగింది.గ్రామంలో, పాఠశాలలో గల పలు సమస్యలను దశలవారీగా పరిష్కారం చూపే విధంగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేస్తాం

- నియోజకవర్గంలో అభివృద్ధికి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన సభాపతి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగర నిజం :ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేస్తానని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.వికారాబాద్ మండలంలో శుక్రవారం 8 కోట్ల 43 లక్షల వ్యయంతో కూడిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు గ్రావించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా 80 లక్షల వ్యయంతో దన్నారం నుండి కామారెడ్డిగూడ బిటి రోడ్డు శంకుస్థాపన, కామారెడ్డి గూడలో 13 లక్షలతో సీసీ రోడ్డు, పీరంపల్లిలో 25 లక్షలతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డు ప్రారంభం, కొటాలగూడెం 40 లక్షలతో సీసీ రోడ్డు ప్రారంభోత్సవం మరియు 195 లక్షలతో పిడబ్లుడి రోడ్డు నుండి కోటలగూడ బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 450 లక్షలతో కొత్తగూడ నుండి లాల్ సింగ్ తండా బిటి రోడ్డు పనులకు శంకుస్థాపన, 35 లక్షలతో చేపట్టిన సిద్దులూర్ సీసీ రోడ్డు ప్రారంభం, మురుగు కాలువల నిర్మాణానికి స్పీకర్ శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో సభాపతి మాట్లాడుతూ... ప్రజలు నాకు ఇచ్చిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తూ.. ప్రజలకు సేవ చేస్తానన్నారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తానని స్పీకర్ అన్నారు. పీరంపల్లి ప్రాథమిక పాఠశాలను సందర్శించిన స్పీకర్ చేతుల మీదుగా తమ్మలి సత్యనారాయణ ప్యూరిఫై వాటర్ ఫిల్టర్ ను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్ ఇఇ ఉమేష్, తహసిల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపీడీవో వినయ్ కుమార్, ప్రత్యేక అధికారులు ప్రసన్నలక్ష్మి, కల్పన, పంచాయతీ కార్యదర్శులు రుక్మిణి, ప్రసన్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సెయింట్ జూడ్స్ హైస్కూల్ 61వ వార్షికోత్సవం

- కనుల పండుగల విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు










వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగరనిజం : కనుల పండుగలా సెయింట్ జూడ్స్ హై స్కూల్ 61వ వార్షికోత్సవంను ఘనంగా నిర్వహించారు. వికారాబాద్ జిల్లా మున్సిపల్ కేంద్రంలోని సెయింట్ జూడ్స్ హైస్కూల్లో 61 వార్షికోత్సవాన్ని శుక్రవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అధ్యక్షతన వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.వార్షికోత్సవానికి ముఖ్య అతిథులుగా వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి పాల్గొన్నారు. అతిథులుగా సెయింట్ జోసఫ్ ప్రావిన్స్ హైదరాబాద్ వారు, రెవరెండ్ సిస్టర్ మార్గరెట్, సెయింట్ జూడ్స్ ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్ ఉషారాణి,వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ రషీద్, సిస్టర్ డాక్టర్ వేలంగిని కుమారి సిఎస్ఏ ప్రావిన్స్ హైదరాబాద్ వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించే 61వ వార్షికోత్సవ వేడుకలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు క్రీడలు సాంస్కృతిక రంగాలలో ప్రావీణ్యం పొందాలన్నారు. విద్యార్థిని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్ది దేశానికి అందించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను చాటే అవకాశాలు ఇలాంటి కార్యక్రమాలు కలిగిస్తాయని పేర్కొన్నారు. ఆరు దశాబ్దాలుగా పూర్తిచేసుకుని ప్రత్యేకతను చాటుకుందన్నారు. ఆంగ్ల మాధ్యమంలో వికారాబాద్ పట్టణ విద్యార్థులకు విద్యను అందిస్తుందని ఆయన వివరించారు.విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని అత్యున్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. క్రమశిక్షణతో రాణించిన పాఠశాల పేరు ప్రఖ్యాతులను అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థి లక్ష్యాలు జీవిత లక్ష్యాలుగా ముందుకు సాగాలని విద్యార్థులను కోరారు. ఈ పాఠశాలలో విద్యానభ్యసించిన విద్యార్థులందరూ ఉన్నత శిఖరాలలో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఉన్నత శిఖరాలలో ఉన్న వ్యక్తులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించాడు. స్మార్ట్ ఫోన్ పట్ల జాగ్రత్తగా ఉండాలని చదువుపై శ్రద్ధ చూపించి మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించాడు. క్రమశిక్షణ ప్రశాంత వాతావరణం సుందరమైన క్రీడా మైదానం ఉత్తమమైన ఉపాధ్యాయులు లభించడం విద్యార్థుల అదృష్టం అన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వార్షికోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయనే చేతుల మీదగా బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణపై చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




వికారాబాద్ జిల్లా ప్రతినిధి జనవరి 31 నగర నిజం : వికారాబాద్ జిల్లాలో రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణ చర్యలపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సమీక్షా సమావేశం నిర్వహించారు. శుక్రవారము కలెక్టరేట్ కార్యాలయ సమావేశము హాలు నందు వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్యను ఎదుర్కొనేందుకు జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీడీవోలు, ఏం పి ఓ లు,, మున్సిపల్ కమిషనర్లు అధికారులు, రురల్ వాటర్ సప్లై విభాగం అధికారులు, డి ఇ లు, ఇ ఇ లు , ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో రానున్న వేసవి కాలాన్ని ద్రుష్టి లో ఉంచుకొని నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టాలని, జిల్లాలో భూగర్భ జలాలు గణనీయంగా తగ్గిపోతున్న నేపథ్యంలో వాటిని పునరుద్ధరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు తాగునీటి కొరత లేకుండా ప్రత్యేక కార్యాచరణను రూపొందించాలన్నారు.మిషన్ భగీరథ ద్వారా తాగునీటి సరఫరాను నిరంతరం కొనసాగించేందుకు చర్యలు తీసుకోవాలని ,అదనపు ట్యాంకర్లను సిద్ధంగా ఉంచి, నీటి అవసరాన్ని తీర్చాలన్నారు. ప్రతి మండలంలో నీటి నిల్వలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలని,అత్యవసర పరిస్థితుల్లో నీటి సరఫరా కోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా మండలం వారిగా మండలం లో ఎన్ని పైప్ లైన్ లు ఉన్నాయి , పని చేస్తున్నాయా, ఏమైనా సమస్యలున్నయా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలం మరియు పట్టణంలలో ఉండే పైపు లైన్లు , బోర్లు పని తీరును పరిశీలించి ఎక్కడైనా పైప్ లైన్ లు లీకేజీ ఉంటె వాటికీ మరమ్మతు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని సంబదిత అధికారులకు సూచించారు. ప్రతి గ్రామంలో నీటి వనరుల స్థితిగతులను పర్యవేక్షించేందుకు స్థానిక అధికారులను బాధ్యతగల వ్యక్తులుగా నియమించాలని,వేసవి కాలంలో నీటి సరఫరా విషయంలో ఎలాంటి సమస్య ఏర్పడకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి పి ఓ జయసుధ, డి ఎం అండ్ ఎచ్ ఓ వెంకట రావణ, మిషన్ బగీరథ అధికారి చల్మా రెడ్డి, ఎంపీడీవోలు, వికారాబాద్, తాండూర్, పరిగి, కోడంగల్ మున్సిపల్ కమిషనర్ లు, సంబదిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE